# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 25-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:163 పేజీలు:6 వెల: రూ.1/-


**చురక**

దేశానికి రైతు నేడు
తిండి పెట్టే రారాజు
పొగడ్తల్లో ముంచేస్తది
ప్రభుత్వం ప్రతీరోజు.

పంటలకు మద్దతు ధర
పట్టుపడితె అణిచేస్తది
శాంతియుత ఆందోళన
సాగించితె కాల్చేస్తది



-వేల్పుల నారాయణ
9440433475

## తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

### -వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలోని పలు జిల్లాల్లో శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా అక్కడక్కడ వర్షపు జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. మరో వైపు రాష్ట్రంలో మూడు రోజులగా పగటిపూట ఉష్ణోగ్రతలు ఖమ్మం, నల్లగొండ మినహా మిగిలిన ప్రాంతాల్లో సాధారణ స్థాయిలోనే నమోదు అవుతున్నాయి. రాత్రిపూట ఖమ్మం, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాధారణం కన్నా రెండు డిగ్రీలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.

## ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం

### -భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నదిలో పడి 15 మంది మృతి



లక్నో ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భక్తుల తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో చిన్నారులు కూడా ఉండటం కలచివేస్తోంది. మాఘ పూర్ణిమ సందర్భంగా కొందరు భక్తులు గంగా నదిలో పవిత్ర స్నానం చేసేందుకు ట్రాక్టర్‌లో కదర్‌గంజ్‌కు బయల్దేరారు. ఈ క్రమంలో కస్‌గంజ్ సమీపంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నదిలో పడిపోయింది ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో ఏడుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పలువురు యాత్రికులు గాయపడ్డారు. స్పందించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ప్రకటించారు.

## వనదేవతలను 1.35 కోట్ల మంది దర్శించుకున్నారు : మంత్రి సీతక్క




హైదరాబాద్, ఫిబ్రవరి 24:మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. నేటితో మేడారం జాతర ముగియనుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.నిన్నటి వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్న చిన్న ఘటనలు మినహా జాతర విజయవంతమైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది.వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. రేపటి వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధు లిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## మేడారం జాతర..తిరుగుప్రయాణమైన భక్తులు

### -క్యూ లైన్లతో నిండిపోయిన ఆర్ టి సి బస్టాండ్ ప్రాంతం
### -ఇప్పటి వరకు దాదాపు పదివేల ట్రిప్పుల బస్సులు
### -కాళీగా దర్శనమిస్తున్న గుడారాలు,టెంట్లు




మేడారం, ఫిబ్రవరి -24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు దేశం నలుమూలల నుండి భక్తులు పోటెత్తి వచ్చారు.నాలుగు రోజులుగా మేడారం పరిసర ప్రాంతాలు అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులతో కిట కిటలాడాయి.. అయితే నేడు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లు వనప్రవేశం జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లను దర్శించుకున్నారు భక్తులు తిరిగి వారి వారి స్వగ్రామాలకు తరలి వెళున్నారు..భక్తుల తిరుగు ప్రయాణం సందర్భంగా ఆర్ టి సి బస్టాండ్ ప్రాంతం లోని క్యూ లైన్లు నిండిపోయాయి.ఇప్పటి వరకు దాదాపు పదివేల ట్రిప్పుల బస్సులు నడిచినట్లు అధికారులు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గుడారాలు ,టెంట్లు కాళిగా దర్శనమిస్తున్నాయి.తమ యొక్క సామగ్రినీ,పిల్లలను చేతిలో పట్టుకొని తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు.

**నేటి కందం- నేటికి అందం**

ధీశుని-రాజీవుని-జగ
దీశుని కృపతోడ బొంద- దివ్యాత్ముండౌ
కాశీపతి వాత్సల్యపు
టాశీస్సులు గురిసె సోనియాగాంధీపై

( 25-2-1968 రాజీవ్ సోనియాల వివాహ దినం)



-రాధశ్రీ
సెల్:9494481210

# ధరణి లోపాలను సవరనకు చట్ట సవరణ ..లేదంటే కొత్త ఆర్వోఆర్ చట్టం

### -ధరణిలో పెండింగ్‌లో ఉన్న ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
### -రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి
### -మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు
### -ధరణి కమిటీతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ధరణిలో పెండింగ్‌లో ఉన్న ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని సీఎం అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బీ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎం ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ సీఎంకు నివేదించింది.అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవడంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్



ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవెన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది.లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండడం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధుఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయడం, లేదంటే కొత్త ఆర్వోఆర్ చట్టం చేయడం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు సీఎంకు నివేదించారు.సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

## మేడారం మహాజాతరను దిగ్విజయంగా పూర్తి చేశాం : మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 24: అమ్మవారి కుంకుమ భరిణె అంత పవిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ అన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను భక్తులు అనుక్షణం ఆస్వాదించేలా, జాతరను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణలో అన్నిశాఖలు పరస్పర సహకారంతో, సమన్వయంతో వ్యవహరించి, చిత్తశుద్ధిని కనబరచి మహా జాతరను దిగ్విజయం పూర్తి చేశామన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జాతర పనులను ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో భక్తులు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని, సంతృప్తితో తిరుగు ప్రయాణమయ్యారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం భక్తులకు అడుగడుగునా అన్ని వసతులను కల్పించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేసిందని మంత్రి స్పష్టం చేశారు.

కోట్లాదిగా పోటెత్తిన ఈ మహాజాతరలో తెలిసీ తెలియక భక్తులు ఏమైనా ఇబ్బందులకు గురైతే పెద్ద మనసుతో క్షమించాలని కోరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా మొదటిసారి మేడారం జాతర నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతను పూర్తి నిష్టతో చేపట్టినట్లు తెలిపారు. అమ్మవారి దయతో అనారోగ్యాన్ని జయించి, త్వరగా కోలుకొని అమ్మవార్ల గద్దెలకు చేరుకున్నాక దర్శించుకునే భాగ్యం కలిగిందన్నారు. సమ్మక్క-సారక్క దయతో తెలంగాణ ప్రజలపై సదా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

## బంధుప్రీతి, అవినీతిలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:కాంగ్రెస్ పార్టీ అంటేనే బంధు ప్రీతి, అవినీతిలకు కేరాఫ్ అని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని అన్నారు. వీక్షిత్ భారత్, వీక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా రాయ్‌పూర్‌లో పర్యటించిన ప్రధాని.. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్ప వేరే విషయాలు ఆలోచించదు' అని వ్యాఖ్యానించారు.

'కాంగ్రెస్ నేతలు, వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు. అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత, మహిళా సాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ పనులు వేగవంతం చేయండి - డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం..

నల్లగొండ., ఫిబ్రవరి 24: యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర మంత్రుల బృందం పవర్ ప్లాంట్‌ను సందర్శించింది. బేగంపేట నుంచి హెలికాప్టర్ లో విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు చేరుకున్నారు. ముందుగా ప్లాంట్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎండీ గెస్ట్ హౌస్‌లో ఉన్నతాధికారులతో ప్రాజెక్టు పనులపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా భట్టి



విక్రమార్క మాట్లాడుతూ.. పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## నిజాం షుగర్స్‌ని తెరిపిస్తాం : మంత్రి శ్రీధర్ బాబు

నిజామాబాద్, ఫిబ్రవరి 24:ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి నిజాం చక్కర ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోని నిజాం చక్కెర కర్మాగారాన్ని రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలోని సబ్ కమిటీ సందర్శించింది.

నిజాం చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సబ్ కమిటీని నియమించిన విషయం విదితమే. ఈ మేరకు శనివారం చైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డితో పాటు స్థానిక నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పి.భూపతి రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేష్ రంజన్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు బోధన్ లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు.

కర్మాగారంలోని యంత్రాలను, డిస్టిల్లరీ యూనిట్ తదితర వాటిని పరిశీలించి, ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాల గురించి స్థానిక అధికారులు, నాయకులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. గత 2015 లో లే ఆఫ్ గా ప్రకటించబడి మూతబడిన ఈ ఫ్యాక్టరీని తిరిగి పునరుద్ధరించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం రైతులు, రైతు సంఘాల నాయకులతో ముఖాముఖిగా భేటీ అయిన కమిటీ సభ్యులు, వారి అభిప్రాయాలను సేకరించారు. ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల రైతులు హర్షం వెలిబుచ్చుతూ, కర్మాగారం పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని కమిటీ దృష్టికి తెచ్చారు.

ఈ సందర్భంగా సబ్ కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి నిజాం చక్కర ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి పరిశీలన కోసం సబ్ కమిటీ హాజరుకావడం జరిగిందన్నారు. రైతులు, కార్మికుల శ్రేయస్సు కోసం నిజాం షుగర్స్ ను తప్పనిసరిగా తెరిపించి, లాభాల బాటలో పయనించేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని బరైతులకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ అభిమతమని, ఫ్యాక్టరీ పునరుద్ధరణతో పరిస్థితులు ఎలా ఉంటాయి,

ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలేమిటీ అనే అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని, అవసరమైతే రైతులను హైదరాబాద్ కు కూడా పిలిపించి చర్చిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే వ్యవసాయ, పారిశ్రామిక నిపుణులతోనూ చర్చిస్తున్నామని తెలిపారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పెట్టుబడి సాయం, వడ్డీ లేని రుణం వర్తింపజేసేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. ఫ్యాక్టరీని తెరిపించించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అయితే రైతులు క్షేత్రస్థాయిలో నెలకొని ఉండే వాస్తవ పరిస్థితులను తెలుపుతూ పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు.

# ఆరోగ్యాలను హరిస్తున్న జంక్, ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్ !

డిజిటల్ యుగపు మానవుడి జీవనశైలిలో పను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రతికూల ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ కరువు కావడం, కూర్చొని గంటల తరబడి పని చేయడం, అర్థ రాత్రి వరకు మెలకువగా ఉ ండడం, స్మార్ట్‌ఫోన్ దుర్వసనాలకు లోనుకావడం లాంటివని సర్వసాధారణం అయ్యాయి. వీటికి తోడుగా శీతలపానీయాలు/మద్యం విచ్చలవిడిగా సేవించడం, పొగ తాగడం, జంక్/ప్యాకేజ్ ఫుడ్స్‌ను లొట్టలేసుకుంటూ తినడం లాంటి అలవాట్లు నేటి ఆధునిక యువత జీవనశైలిలో భాగాలు అవుతున్నాయి. బ్రెడ్స్, ఫ్రోజెన్ మీల్స్, బేక్డ్ పదార్థాలు, చీజ్, చిప్స్, చాకోలెట్స్, క్యాండీ,ఐస్ క్రీమ్స్, నూడుల్స్, సూప్స్, మీట్, సూసులు, నగెట్స్, ఫింగర్స్, సోడా ఉత్పత్తులు, శీతలపానీయాలు, ఫ్రోజెన్ ఫుడ్స్ లాంటివి ప్రాసెస్టీడ్ ప్యాకేజ్డ్ ఫుడ్స్ జాబితాలోకి వస్తాయి. ఇటీవలి అధ్యయనాల ప్రకారం 30 బ్రెవరేజ్ ఫుడ్స్ తయారు చేస్తున్న 1,306 ప్యాకేజ్ ఫుడ్స్‌లో 95 శాతం వరకు ఆరోగ్యాన్ని హరించే ఆహార పదార్థాలే ఉన్నట్లు తేలింది. ఇలాంటి ఆహార పదార్థాల్లో డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన మోతాదుకు మించి హానికారక పదార్థాలు ఉన్నట్లు తేలడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. ఇలాంటి ఉత్పత్తుల్లో 62 శాతం వరకు మూడు లేదా అంత కన్న ఎక్కువ న్యూట్రిషన్ కాంపొనెంట్స్ మోతాదులు అధికంగా ఉన్నాయని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ వెల్లువ:

ప్రస్తుతం మార్కెట్‌ను ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్ ముంచెత్తుతున్నాయి. నేటి యువత ఇలాంటి హానికారక ఫుడ్ ప్యాకెట్స్‌ను మితిమీరి తినడం సర్వసాధారణం అయ్యింది. ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్‌లో మోతాదుకు మించి ఉప్పు, షుగర్, లేదా కొవ్వులు ఉంటున్నాయనే వాస్తవాలను నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇలాంటి ప్యాకేజ్ ఫుడ్స్‌పై మోతాదుకు మించి ఉన్న పోషకాల వివరాలను హెచ్చరికలుగా ముద్రించే విధంగా చర్యలు తీసుకోవాలని పిల్లల వైద్యులు, పోషకాహార నిపుణులు, ప్రజారోగ్య సంస్థలు, వినియోగదారుల సంఘాలు లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. "న్యూట్రిషన్ అడ్వకసీ ఇన్ పబ్లిక్ ఇంటరెస్ట్, ఎన్ఏపిఐ" వివరాల ప్రకారం డిజిటల్/ప్రింట్ మాధ్యమాల్లో ప్యాకేజ్ ఫుడ్స్‌ను ప్రోత్సహించే ప్రకటనల్లో అమితాబ్ లాంటి సెలబ్రిటీలను వాడుకోవడం కూడా తప్పుదారి పట్టించే విధంగా ఉంటున్నాయని కూడా పేర్కొంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ప్రతి నెల 10 ప్రముఖ టీవీ చానెల్స్‌లో 2 లక్షలకు పైగా ప్యాకేజ్ ఫుడ్స్‌కు సంబంధించిన ఆకర్షణీయ ప్రకటనలు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తున్నది. ఇలాంటి ప్రకటనలపై ప్రభుత్వ ప్రమేయం లేకపోవడం విచారకరం. జంక్, ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్లపై "మోస్ట్ ఇంపార్టెంట్ ఇన్ఫర్మేషన్" అనబడే పూర్తి సమాచారం ఉండాలంటూనే మోతాదుకు మించి ఉప్పు, చక్కెరలు, సంతృప్త కొవ్వులు, ప్రమాదకర కృత్రిమ రసాయనాలు ఉన్నట్లు ముఖ్య సమాచారం ముద్రించాలని ఎన్ఏపిఐతో పాటు పౌర సమాజం కూడా కోరుకుంటున్నది.

అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ దుష్ప్రభావాలు:

అల్ట్రా ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్‌లో మోతాదుకు మించి చక్కెరలు, ఉప్పు, సంతృప్త కొవ్వులు ఉంటున్నాయని – ఇలాంటి ఆహార పదార్థాలను అతిగా తీసుకున్నపుడు స్థూలకాయం, మధుమేహం లాంటి జీవనశైలి రుగ్మతలు కలుగుతున్నాయని తేల్చారు. నేటి భారతంలో అధ్యయనం చేసిన 6 శాతం మంది 5 ఏండ్ల లోపు బాలల్లో 43 లక్షల మంది అధిక బరువు లేదా స్థూలకాయ బారిన పడ్డారని తేల్చారు. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ తరుచుగా అధిక మోతాదులో తీసుకునే అలవాటు ఉన్న వారిలో క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందని తేలింది. ప్రాసెస్డ్ ఫుడ్ 10 శాతం వరకు వినియోగం పెరిగితే వారిలో 12 శాతం క్యాన్సర్ రిస్క్ పెరుగుతుంది. అధిక ఉప్పు, కొవ్వులు తీసుకున్నపుడు మధుమేహం, అధిక బిపీ, స్థూలకాయం, గుండెజబ్బులు, ఆకలి మందగించడం, జీర్ణ వ్యవస్థ రుగ్మతలు, ఎముకల బలహీనతలు, నీరసం, చర్మ సమస్యలు, దంతాల్లో రంధ్రాలు, కాలేయ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, అధిక కొలెస్టారాల్ లాంటి అనారోగ్యాలు పెరుగుట గమనిస్తున్నాం. ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో శరీర ఎదుగుదలకు అవసరమైన పీచు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు తక్కువగా ఉంటున్నాయి. ఇలాంటి ఆహార పదార్థాలు తొందరగా జీర్ణ కావడంతో ఆ కాలనీలను వినియోగించడానికి వీలు చిక్కక బరువు పెరగడం కనిపిస్తుంది. ప్రాసెస్డ్/జంక్ ఫుడ్స్‌లో దాదాపు 5,000 వరకు కలరింగ్, టెక్చరింగ్, ఫ్లేవరింగ్, సువాసనకు సంబంధించిన అడిటివ్స్, ప్రిజర్వేటివ్స్ లాంటి కృత్రిమ రసాయనాలు కలుపుతున్నారని తెలుసు కోవాలి. ఇలాంటి రసాయనాల దుష్ప్రభావాలను ఇప్పటి వరకు ప్రభుత్వాలు శాస్త్రీయ అధ్యయనం చేయకపోవడం సోచనీయం. అదే పనిగా చక్కెర బుక్కితే చక్కర రుగ్మత వస్తుందని, ఉప్పు ఎక్కువ తింటే రక్తపోటుకు దారులు బారుగా తెరుచుకుంటాయని, లొట్టలేసుకుంటూ కొవ్వులు ఆరగిస్తే ఒళ్లంతా కొవ్వెక్కుతుందని తెలుసుకుందాం, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందాం. దుకాణాల్లో వెలసిన ప్యాకెట్ ఫుడ్స్ నోటిని ఊరిస్తూ నిశ్శబ్దంగా మన ఆరోగ్యాలను హరిస్తున్నాయని తెలుసుకుందాం. అమ్మ వండిన వంట ఆరోగ్య సద్దన్నం మూట అని, బజారు ఆహారపు పొట్లాలు ఆరోగ్యానికి తూట్లు పొడిచే గరళ కత్తులని తెలుసుకుందాం. అమ్మ చేతి వంట సమస్త ఆరోగ్య సంరక్షణకు ఔషధాల మూట అని నమ్ముదాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# ప్రభుత్వ సేవకులకు రోటరీ ఘన సన్మానం




అమరావతి, ఫిబ్రవరి 24: సోంపేట పట్టణంలో ప్రజాసేవ చేసేందుకు ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ 51వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ శాఖల నుండి ఉత్తమ ప్రభుత్వ సేవకులను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ మేరకు శనివారం సోంపేట పట్టణంలో రోటరీ క్లబ్ ఆవరణంలో ఒకేషనల్ సర్వీస్ అవార్డ్స్ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విశ్రాంత రోటరీ గవర్నర్ పి డి జి కిషోర్ కుమార్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పి దినేష్ కుమార్ లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని సోంపేట కంచిలి, కవిటి మండలాల పరిధిలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న సేవకులను గుర్తించి సంబంధిత వ్యక్తులను సన్మానించడం తమ అదృష్టంగా భావించారు.

ఈసందర్భంగా సోంపేట పోలీస్ సర్కిల్ విభాగం నుండి రైటర్ రమేష్ కుమార్ కు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న రామినాయుడు దంపతులకు, కంచిలి మండల సర్వేయర్ వి.నాగేశ్వరరావుకు, సోంపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న డిల్లేశ్వరరావుకు, ప్రభుత్వ ఆరోగ్యశాఖలో విధులు చేపడుతున్న ఐ.లక్ష్మణరావుకు, కవిటి మండలం దూగానపుట్టుగా గ్రామంలో జ్ఞానోదయ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుద్యోగులకు బాసటగా నిలిచిన దూగాన తిరుపతి రావుకు, ఇటీవల కాలంలో తన అవ యవాలను దానం చేసి కారణజన్ముడుగా నిలిచిన కిరణ్ చందు తల్లిదండ్రులు మోహన్ కళ్యాణులకు, రోటరీ క్లబ్ సర్వీస్ డైరెక్టర్ కొంచాడ. కిరణ్ కుమార్ దంపతులకు ఒకేషనల్ సర్వీస్ అవార్డ్ డైరెక్టర్ వుట్ల మనోజ్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి పీవీ కృష్ణా రావు వారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత రోటరీ గవర్నర్ పి డి జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిత్యం చేపడుతున్న సేవా కార్యక్రమాలపై కొనియాడుతూ శ్రీనివాసరావుతో పాటుగా క్లబ్ సభ్యులకు ప్రత్యేకించి అభినందించారు.

# అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థులను తొలి జాబితాను ప్రకటించిన టీడీపీ, జనసేన

అమరావతి ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆంధ్రప్రదేశ్‌లో ఊపందుకున్న అసెంబ్లీ ఎన్నికల కోలాహలం. ఇప్పటికే అధికార వైఎస్ఆర్‌సీపీ, ప్రతిపక్ష టీడీపీ పోటాపోటీ సభలు పెట్టి ఒకరినొకరు దూషించుకుంటూ.. ఏపీ రాజకీయాలను రక్తి కట్టిస్తున్నాయి. తాజాగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తమ పార్టీ శాసనసభ అభ్యర్థులను ప్రకటించడంతో అక్కడ ఎన్నికల వేడి మరింత ఊపందుకుంది. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి తమతమ పార్టీల అభ్యర్థుల పేర్లతో కూడిన తొలి జాబితాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెండు పార్టీల సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ జాబితాలో టీడీపీ 94 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. జనసేన మొత్తం 175 స్థానాలకుగాను 24 అసెంబ్లీ స్థానాల్లో, మొత్తం 25కు గాను మూడు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయనుంది. తొలి జాబితాలో ఐదు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. టీడీపీ తొలి జాబితాలోని అభ్యర్థుల్లో బెందాళం అశోక్ ఇచ్ఛాపురం నుంచి, అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి, కొండ్రు మురళి రాజాం నుంచి పోటీపడనున్నారు. అదేవిధంగా ఆముదాల వలస నుంచి కూన రవికుమార్, గజపతినగరం నుంచి కొండపల్లి శ్రీనివాస్, పాలకొల్లు నుంచి నిమ్మల రామనాయుడు, జగ్గంపేట నుంచి వెంకట అప్పారావు బరిలో దిగబోతున్నారు. ఇక ఐదుగురు అభ్యర్థులతో కూడిన జనసేన తొలి జాబితాలో నాదెండ్ల మనోహర్ (తెనాలి), కొణతాల రామకృష్ణ (అనకాపల్లి), బత్తుల బలరామకృష్ణ (రాజానగరం) ఉన్నారు.

# భార్యా పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంటా .. చంద్రబాబుకు ఆగిపోగు ప్రభాకర్ అల్టిమేటం ..




అమరావతి, ఫిబ్రవరి 24: టిడిపి టికెట్ దక్కలేదని.. కోడుమూరు టిడిపి నాయకులు, ఆకే పోగు ప్రభాకర్ కన్నీరు పెట్టుకున్నారు. 2024 ఎన్నికల్లో పోటీ చేసే టిడిపి తొలి జాబితాను శనివారం ఆ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంగతి విధితమే. ఈ క్రమంలో నిన్నటి వరకు కోడుమూరు టికెట్ తనదే అన్న ధీమాతో ఉన్న టిడిపి రాష్ట్ర నాయకులు ఆకే పోగు ప్రభాకర్ ను కాదని.. బొగ్గుల దస్తగిరికి పార్టీ అధిష్టానం చేసింది. దీంతో మీడియాతో సమావేశమైన ఆకే పోగు ప్రభాకర్ చంద్రబాబు, లోకేష్ లపై మండిపడ్డారు.

30 ఏళ్లుగా పార్టీ కోసం కృషి చేశానని, ఏ పార్టీకి వెళ్లకుండా సేవ చేసిన చివరికి గుర్తింపు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. కనీసం పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తికి టికెట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏనాడూ పార్టీ కోసం పని చేసింది లేదన్నారు. కావున కోడుమూరు టికెట్ విషయంపై పునర్ పరిశీలన చేయాలని టిడిపి అధినేత చంద్రబాబుకు ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తన భార్య, పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు కూడా వెనుకాడనన్నారు.

అవసరమైతే కోడుమూరులో టిడిపి బూత్ కమిటీ లెవెల్ నుంచి.. ఉన్నత స్థాయి వరకు నేతలు కార్యకర్తలు రాజీనామా చేసి నిరసన తెలిపేందుకు సిద్ధమవుతామన్నారు.

## గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం..

అమరావతి, ఫిబ్రవరి 24: మండలంలోని గోదవరిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాతరెడ్డి పాలెం పంచాయతీలోని చింతల బయ్యారం గ్రామంలోని, గోదావరి నదిలో గుర్తు తెలియని మృతదేహం ఒడ్డుకు కొట్టుకువచ్చింది.

ఆ ప్రాంతంలోకి వెళ్ళిన సదురు వ్యక్తులు గమనించి ఏడూళ్ళ బయ్యారం పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకోని మృతదేహన్ని పరిశీలిస్తున్నారు. మృతదేహంపై దుస్తులు లేవు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు.

# 2028-29 నాటికి రూ. మూడు లక్షల కోట్ల వార్షిక రక్షణ ఉత్పత్తి & రూ. 50,000 కోట్ల ఎగుమతులు: రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:"ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి స్వల్పకాలిక ఫలితాలపై కాకుండా దీర్ఘకాలిక లాభాలపై దృష్టి సారిస్తోంది" అని రక్ష మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఒక ప్రైవేట్ మీడియా నిర్వహించిన డిఫెన్స్ సమ్మిట్‌లో అన్నారు. ఫిబ్రవరి 24, 2024న న్యూఢిల్లీలో సంస్థ. శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తుత ప్రభుత్వం మరియు గత ప్రభుత్వాల మధ్య ప్రధాన వ్యత్యాసంగా 'దీర్ఘకాలికత మరియు దీర్ఘకాలిక లాభాలకు ప్రాధాన్యత ఇవ్వడం' అని పేర్కొన్నారు.

గతానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఐదేళ్లకే స్వల్పకాలిక లాభాలను అందించే విధానాలను రూపొందించి అమలు చేస్తోందని రక్షా మంత్రి పేర్కొన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ పదవిని సృష్టించడం మరియు సైనిక వ్యవహారాల శాఖను ఏర్పాటు చేయడంతో సహా గత కొన్నేళ్లుగా దీర్ఘకాలిక లాభాల కోసం రక్షణ రంగంలో చేపట్టిన సంస్కరణలను ఆయన వివరించారు. మూడు సేవలు.

భారత సైన్యం, భారత నౌకాదళం మరియు భారత వైమానిక దళం యొక్క ఏకీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని, సంక్షోభ సమయాల్లో వాటి మధ్య సమన్వయం మెరుగుపడుతుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. "ఇంతకుముందు, మూడు సర్వీసులు గోతుల్లో పని చేసేవి. మేము వారి ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాము, ఇది బాక్స్ వెలుపల దశ మరియు సమయం యొక్క అవసరం. ఇది ప్రారంభంలో కొద్దిగా కష్టం; కానీ నేడు మన సైన్యం ప్రతి సవాళ్లను కలిసి ఎదుర్కోవడానికి మెరుగైన సమన్వయంతో సిద్ధంగా ఉంది, "అని ఆయన అన్నారు.

రక్షణ తయారీ రంగంలో తీసుకున్న ప్రధాన చర్యలపై, రక్షణ మంత్రిత్వ శాఖ ఐదు అనుకూల స్వదేశీ సేవల జాబితాలను తెలియజేసిందని, ఇందులో 500కు పైగా అంశాలు మరియు నాలుగు ఇతర జాబితాలు, ఆఖూజల కోసం 4,600కు పైగా వస్తువులతో, సైనికులు భారతదేశంలో తయారు చేసిన ఆయుధాలు మరియు ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తారు. మూలధన సేకరణ బడ్జెట్‌లో 75% స్థానిక సంస్థల నుంచి సేకరణకు కేటాయించాలనే నిర్ణయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. స్వదేశీ ఆయుధాలు ప్రపంచ శ్రేణిలో ఉండవని కొందరు అభిప్రాయపడుతున్నారని ఆయన తెలిపారు; అయినప్పటికీ, ప్రభుత్వం దేశీయ పరిశ్రమ యొక్క సామర్థ్యాలను విశ్వసిస్తుంది మరియు అవి స్థిరంగా అభివృద్ధి చేయగలవు ఉ అత్యాధునిక ఉత్పత్తులను అందించగలవు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ రక్షణ రంగాన్ని పూర్తిగా స్వావలంబనగా మార్చడానికి మరియు ప్రధాన మంత్రి లక్ష్యమైన 'ఆత్మనిర్భర్ భారత్'ను సాధించడానికి దీర్ఘకాలిక లాభాల కోసం సమూల మార్పులు చేశామని ఉద్ఘాటించారు. ఆయుధాల దిగుమతులపై నిషేధం విధించడం స్వల్పకాలిక కష్టమని, నేడు ఆ సవాలు నెమ్మదిగా అవకాశంగా మారుతున్నదని, ప్రపంచ రక్షణ పారిశ్రామిక రంగంలో భారతదేశం ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. "ఈ రోజు, మన సైన్యం ఆయుధాలు మరియు ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తోంది, అవి మన స్వంత గడ్డపై తయారు చేయబడ్డాయి," అని అతను చెప్పాడు.

బయటి నుండి దిగుమతి చేసుకున్న పరికరాల నుండి ఏ మిలిటరీ తన దేశాన్ని రక్షించలేదని మరియు నేటి కాలంలో భారతదేశానికి రక్షణ ఉత్పత్తిలో స్వావలంబన తప్పనిసరి అని రక్షా మంత్రి పునరుద్ఘాటించారు. రక్షణ ఉత్పత్తి లక్ష కోట్లు దాటినందున స్వావలంబన దిశగా ప్రభుత్వం చేస్తున్న పట్టుదలతో కూడిన ప్రయత్నాలు ఫలించడం ప్రారంభించాయని ఆయన సూచించారు.

ఉత్తరప్రదేశ్ మరియు తమిళనాడులో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల ద్వారా ఆధునిక మిలిటరీ హార్డ్‌వేర్‌ను భారతదేశంలోనే తయారు చేయడమే కాకుండా స్నేహపూర్వక దేశాలకు ఎగుమతి చేసేలా ప్రభుత్వం చూస్తోందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. "ఇంతకుముందు, భారతదేశం ఆయుధాల దిగుమతి దారుగా పిలువబడేది. కానీ నేడు, ప్రధానమంత్రి నాయకత్వంలో, మేము మా కంఫర్ట్ జోన్ నుండి బయటకు వచ్చి, టాప్-25 ఆయుధాల ఎగుమతి దేశాల జాబితాలో చోటు సంపాదించుకున్నాము. ఏడు-ఎనిమిదేళ్ల క్రితం, రక్షణ ఎగుమతులు రూ. 1,000 కోట్లను కూడా తాకలేదు. నేడు రూ. 16,000 కోట్లకు చేరింది. 2028-29 నాటికి వార్షిక రక్షణ ఉత్పత్తి రూ. మూడు లక్షల కోట్లకు, రక్షణ ఎగుమతులు రూ. 50,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

ప్రభుత్వం భారీ కంపెనీలకు మద్దతు ఇస్తూనే, స్టార్టప్‌ల ద్వారా రక్షణ రంగానికి యువతను ఆహ్వానిస్తోందని, దీర్ఘకాలిక లాభాల కోసం తీసుకున్న మరో అడుగు అని రక్షా మంత్రి పేర్కొన్నారు. రాబోయే 20-25 సంవత్సరాలలో, ఈ కంపెనీలు తమ ఆవిష్కరణల నేపథ్యంలో ప్రపంచ వేదికపై భారతదేశానికి బలమైన గుర్తింపును అందించడానికి కొత్త కోణాన్ని అందించడంలో సహాయపడతాయని ఆయన అన్నారు. డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఇటీవలి సమావేశంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. స్టార్టప్‌ల నుండి సేకరణకు, ఖర్చు, చెల్లింపు నిబంధనలు, అర్హత మొదలైనవాటిని సరళీకరించినట్లు ఆయన చెప్పారు. నేటి నిరంతరం అభివృద్ధి చెందుతున్న కాలంలో సాంకేతికత గొప్ప యోధుడిగా ఆవిర్భవించడంపై, శ్రీ రాజ్‌నాథ్ సింగ్ కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్, స్మార్ట్‌వెపన్స్, సైబర్ వార్‌ఫేర్ మరియు అంతరిక్ష యుద్ధం వంటి భవిష్యత్ సాంకేతికతలలో పెట్టుబడి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. టెక్నాలజీ రంగంలో భారతదేశాన్ని ఒక ప్రధాన పాత్రగా మార్చాలనే ప్రభుత్వ దీర్ఘకాలిక దృక్పథాన్ని ఆయన వినిపించారు, ఇన్నోవేషన్స్ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (తిఆఇచీ), ఆఖీఆా కింద టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ స్కీమ్‌ను ప్రారంభించడం మరియు సెట్టింగ్‌లతో సహా అనేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ నుండి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,35,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన మూలధన సేకరణకు ఇప్పటి వరకు సూత్రప్రాయ ఆమోదం లభించిందని రక్షా మంత్రి తెలియజేశారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో రక్షణ మంత్రిత్వ శాఖకు రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించామని, ఇది మంత్రిత్వ శాఖలలో అత్యధికమని ఆయన తెలిపారు. దేశంలోని మిలిటరీని ప్రపంచంలోనే అత్యంత పటిష్టంగా మార్చేందుకు ఉద్దేశించిన అగ్నిపథ్ పథకం గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయాలు దేశ భద్రత పట్ల ప్రభుత్వ దీర్ఘకాలిక విధానాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు. రాబోయే ఐదేళ్లలో భారతదేశంలో ఏరో-ఇంజిన్‌లు మరియు గ్యాస్ టర్బైన్‌ల వంటి అత్యాధునిక వ్యవస్థలను తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యం అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. "మన యువత సామర్థ్యం మరియు అంకితభావం అసాధారణంగా ఉన్నప్పుడు మరియు ప్రభుత్వ ఉద్దేశాలు స్పష్టంగా ఉన్నప్పుడు, సాధారణ లక్ష్యాలను నిర్దేశించే ప్రశ్న తలెత్తదు. అసాధారణ లక్ష్యాలను సాధించే దిశగా మేము త్వరలో ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తాము, "అని అతను చెప్పాడు.

# ఎన్టీఆర్ స్కూల్ చరిత్ర దేదీప్యమానం . ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 24: శ్రీకాకుళం నగరంలోని ఎన్‌టీఆర్ మున్సిపల్ స్కూల్‌లో ఎంపీ ల్యాండ్ నిధులతో నిర్మించనున్న తిలక్ హాల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అధికారులను కోరారు. నగరంలోని ఎన్‌టీఆర్ మున్సిపల్ పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో తిలకహాల్ నిర్మాణానికి ఎంపీ రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ తిలక్ హాల్ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేయాలని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎన్‌టీఆర్ మున్సిపల్ స్కూల్ ఘనత దేదీప్యమానమని తెలిపారు.

ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు రాజకీయ నేతలు, ఉన్నత ఉద్యోగులుగా, డాక్టర్లుగా, లాయర్లుగా గా ఉన్నారని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా భవిష్యత్ తీర్చిదిద్దిన ఖ్యాతి ఎన్‌టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌కు ఉందన్నారు. కరోనా సమంలో ఈ భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయిలు మంజూరుకు అంగీకరించారని, ప్రస్తుతం పెరిగిన ఖర్చు దృష్ట్యా రూ. 50 లక్షలు అవసరం కాగా, ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 50లక్షలు అందించడం జరిగిందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాఠశాలకు అదనంగా ఏడు గదులు మంజూరు చేశానన్నారు. జిల్లాలోని ఎందరో ఉన్నత స్థితిలో స్థిరపడ్డారంటే ఆనాడు ఈ స్కూల్‌లో నేర్చుకున్న పాఠాలేనని తెలిపారు



# కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్స్ లో ట్రాఫిక్ పోలీస్ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు హాండ్స్ సైన్స్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పకుండా తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు విద్యార్థులు ఈ విషయాన్ని సూచించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ కార్యక్రమం గన్ శ్యామ్ ఓజ. పల్లె శ్యాంసుందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ విశాల్ కుమార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఇక రూ.29కే కిలో సన్నబియ్యం.. అందుబాటులోకి రానున్న భారత్ రైస్

హైదరాబాద్, ఫిబ్రవరి 24: తెలంగాణాలోకి భారత్ రైస్ అందుబాటులోకి రానున్నట్టు నాఫెడ్ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి వినయ్ కుమార్ తెలిపారు. 5, 10 కేజీల రైస్ బ్యాగుల ద్వారా అమ్మకాలు జరుగుతాయని వివరించారు. రైతు బజార్ల ద్వారా బియ్యం సరఫరా చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇప్పటికే భారత్ ,ఆట దాల్ లాంటివి కూడా పలు స్టోర్లలో అందుబాటులో ఉంచామని వివరించారు.

కాగా.. రోజురోజుకు దేశ వ్యాప్తంగా సన్న బియ్యం ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు భారత్ రైస్‌పేరుతో సబ్సిడీ సన్న బియ్యాన్ని రి-టైల్ అవుట్‌లెట్ల ద్వారా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వంనిర్ణయించింది.

# ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ కాలయాపన : మాజీ ఎంపీ బోయినపల్లి



జగిత్యాల, ఫిబ్రవరి 24: ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల్‌లో మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ మరో పది రోజుల్లో వచ్చే అవకాశం ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం,ఉన్నతాధికారులతో చర్చించి ఆరు గ్యారెంటీల అమలుకు జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మేడిగడ్డ బ్యారేజ్‌కు పగుళ్లు వచ్చాయనే సాకుతో ఈ యాసంగి సీజన్ లో గోదావరి నీళ్లను ఇతర ప్రాజెక్టులోకి మళ్లించకపోవడంతో రైతులు పంటల సాగును తగ్గించారని, దీంతో పొలాలకు సాగునీళ్లు అందక ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. మరో నాలుగు మాసాల్లో వర్షాకాలంలో గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున మేడిగడ్డ బ్యారేజ్ ను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని సూచించారు.

ఓటమి భయంతోనే బండి సంజయ్ అడ్డగోలు మాటలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ఎంపీ బండి సంజయ్ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని వినోద్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్‌కు ఓటమి కొత్త కాదని, తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను గడ్డిపోచల్లెక్క వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్ దన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఐదు రూపాయలు తీసుకురాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మేడ లక్ష్మీ నర్సింహరావు, సీనియర్ నాయకుడు బాపురెడ్డి, జడ్పీటీసీ భూమయ్య, ఎంపీపీ రేవతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం తల్లిదండ్రులకు పాదపూజ



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి మాట్లాడుతూ కుటుంబ బాధ్యత, ప్రేమలు అనుబంధాల విలువలు తెలియటం లేదని అన్నారు. అందువలన పిల్లలకు తల్లిదండ్రులపై అనుబంధం తెలిసేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చేర్పించడం మాయొక్క అదృష్టంగా భావిస్తున్నామని, వారియొక్క భవిష్యత్తు గురించి మేము దిగులు పడాల్సిన అవసరమే లేదని, మా పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న యాజమాన్యానికి, రీజినల్ ఇంచార్జి ముద్రకోలా రాజు కి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు నిత్యం వెన్నంటి ఉంటూ సలహాలు, సూచనలు ఇస్తున్న ప్రిన్సిపల్ మేడం , డీన్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మేము ఎల్లపుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏజీఎం ముద్రకోలా రాజు , అకాడమిక్ కో- ఆర్డినేటర్ ప్రవీణ్ గ,ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి , అకాడమిక్ డీన్ పర్లపెల్లి శేఖర్,ఏ ఓ ఆకునూరి సుధీర్, పీ ఈ టి లింగాల సుధాకర్ , మారుతి పాల్గొన్నారు. .

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భోగ విజయభాస్కర్..




కరీంనగర్, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భోగ విజయభాస్కర్ నియామకం జరిగింది. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్ శనివారం నియామక ప్రకటన విడుదల చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా భోగ విజయభాస్కర్ మాట్లాడుతూ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కి, బిజెపి నాయకత్వానికి, శ్రేణులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తనపై నమ్మకంతో కార్యదర్శి పదవి అప్పగించినందుకు బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతానికి, పార్టీ పటిష్టతకు శాయశక్తుల కృషి చేస్తానని భోగ విజయభాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు.

# జీమెయిల్ సేవలను నిలిపివేసే ప్రసక్తే లేదు

## -మూసివేస్తున్నట్లు కొంతకాలంగా వస్తున్న వార్తలన్నీ పుకార్లే
## -జీమెయిల్ బేసిక్ వర్షన్ సేవలను మాత్రమే నిలిపివేస్తున్నాం
## -స్పష్టం చేసిన గూగుల్ సంస్థ

న్యూ డిల్లీ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జీమెయిల్.. ఇప్పుడు ప్రజల నిత్య జీవితంలో ఒక భాగమైపోయింది. స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరికీ ఇప్పుడు జీమెయిల్ అకౌంట్ తప్పనిసరిగా మారిపోయింది. ఫోన్ అయినా.. యాప్ అయినా.. ఆన్‌లైన్‌లో ఏ సేవలు వినియోగించుకోవాలన్నా జీమెయిల్ అకౌంట్ ఉండాల్సిందే. అంతలా ప్రజల నిత్య జీవితంలో భాగమైన జీమెయిల్‌ను ఈ ఏడాది ఆగస్టు నుంచి మూసివేస్తున్నారనే వార్త ఇప్పుడు వైరల్‌గా మారింది. గూగుల్ ఈజ్ సన్ సెట్టింగ్ జీమెయిల్ అంటూ ట్విట్టర్ (ఎక్స్)లో ట్రెండింగ్‌గా మారింది. దీంతో గూగుల్ కంపెనీ స్పందించింది. జీమెయిల్ సర్వీసులను మూసివేస్తున్నట్లు కొంతకాలంగా వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని గూగుల్ కంపెనీ తెలిపింది. జీమెయిల్ సేవలను నిలిపివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. జీమెయిల్ బేసిక్ వర్షన్ సేవలను మాత్రమే నిలిపివేస్తున్నామని చెప్పింది. రెగ్యులర్ జీమెయిల్ సర్వీసులు యథాతథంగా కొనసాగుతాయని క్లారిటీ ఇచ్చింది. ఇంటర్నెట్ కనెక్షన్ సరిగ్గా లేకపోయినా.. నెట్ స్లోగా ఉన్న ఈమెయిల్స్ పొందడానికి, పంపించడానికి వీలుగా వర్షన్‌లో వెసులుబాటు ఉండేది. ఇప్పుడు ఈ సేవలను గూగుల్ నిలిపివేసింది. దీనికి కారణంగా నెట్‌వర్క్ సరిగ్గా లేని సమయంలో ఇకపై ఈ మెయిల్స్ పొందడం కుదరదు. కాకపోతే రెగ్యులర్ సేవలను మాత్రం పొందవచ్చు. కాగా, జీమెయిల్ సేవలను గూగుల్ షట్‌డౌన్ చేస్తుందనే వార్తలు వైరల్‌గా మారిన నేపథ్యంలో టెస్లా అధినేత ఎలన్ మస్క్ కీలక ప్రకటన చేశారు. జీమెయిల్‌కు పోటీగా త్వరలోనే ఎక్స్ మెయిల్‌ను తీసుకురానున్నట్లు వెల్లడించారు.

# 24న మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్




హైదరాబాద్, ఫిబ్రవరి 24:భారతీయ విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఎడ్యుకేషన్ మలేషియా గ్లోబల్ సర్వీసెస్ (ఈఎంజీఎస్) ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన బేగంపేట్‌లోని వివంతలో మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తుంది. ఇది భారతదేశంలో మొట్టమొదటి స్టడీ ఇన్ మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్. ఈ ఈవెంట్‌కు మలేషియాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు వస్తున్నాయి. అకడమిక్ ఎక్సలెన్స్, సాంస్కృతిక వైవిధ్యానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఈవెంట్‌కు వచ్చే సందర్శకులు ఆయా సంస్థలతో కనెక్ట్ కావడానికి, వివిధ విద్యా కార్యక్రమాలను అన్వేషించడానికి, మలేషియాలో అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్‌లు, కెరీర్ అవకాశాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది.

మలేషియాలో విద్యనభ్యసించడానికి ఆసక్తి ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు మలేషియా ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి, అక్కడికక్కడే ఆఫర్ లెటర్‌లను పొందే అవకాశం కలదు. ఆసియా పసిఫిక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ఉ ఇన్నోవేషన్ (ఏపీయూ), సన్వే విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కెబాంగ్సాన్ మలేషియా (యూకేఎం), తుంకు అబ్దుల్ రెహమాన్ యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ (టీఏఆర్ యూఎంటీ), యూసీఎస్ఐ విశ్వవిద్యాలయం, మణిపాల్ యూనివర్సిటీ కాలేజ్ మలేషియా, సైబర్‌జయ విశ్వవిద్యాలయం (యూవోసీ), పెనిన్సులా కళాశాల ఉన్నాయి.

భారతదేశంలో స్టడీ ఇన్ మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్‌తో కలిసి వర్కింగ్ విజిట్‌లో భాగంగా ఈఎంజీఎస్ భారతదేశంలోని అధికారులను కలిసింది.

మలేషియా అంతర్జాతీయ విద్యార్థుల కోసం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. అండర్ గ్రాడ్యుయేట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు వివిధ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది. మలేషియా విశ్వవిద్యాలయాలు మొబిలిటీ, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు, ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లను కూడా అందిస్తాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

మలేషియా క్రమంగా భారతదేశం నుంచి అంతర్జాతీయ విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యతగల అధ్యయన గమ్యస్థానాలలో ఒకటిగా మారుతోంది. 2020 - 2023 వరకు డేటా ఆధారంగా 7,417 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు ఈఎంజీఎస్ నుంచి వచ్చిన డేటా చూపిందున విద్యార్థులు మలేషియాలో తమ అధ్యయనాలను కొనసాగించడానికి ఆసక్తిని చూపుతున్నారు. అధ్యయన రంగాలలో వ్యాపారం, పరిపాలన, ఆరోగ్యం, కంప్యూటింగ్, ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ ట్రేడ్స్ ఉన్నాయి.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీ వినోద్ కుమార్,



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలంలోబావుసాయి పేట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి వెంట జిల్లా జెడ్పీచైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య , సీనియర్ నాయకులు లోక బాపు రెడ్డి , మండల ఎంపిపీ చంద్రయ్య గౌడ్ , జెడ్పిటిసి భూమయ్య , మాజీ జెడ్పీటీసీ శ్రీ కుమార్, నాయకులు గోపు పర్శారాములు, నాగేశ్వరరావు , చీటి సంధ్య , షేక్ యూసఫ్ , తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

హైదరాబాద్, ఫిబ్రవరి 24:వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులకు సూచించారు. శనివారం అంబర్ పేట మున్సిపల్ మైదానంలో సర్కిల్ డీఎంసీ మారుతీ దివాకర్ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.


నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలతో పాటు రహదారులపై వ్యర్థాలు పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూనే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ అంబర్ పేట నియోజకవర్గమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు.

అంతకుముందు అంబర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో 116 మందికి కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకట్‌రెడ్డి, ఉమారమేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ ప్రభు గౌడ్‌కు ఇవ్వాలని గౌడ సంఘం నేతల డిమాండ్.




సంగారెడ్డి, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్ కు మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించాలని గౌడ సంఘం నేతలు తెలిపారు. సంగారెడ్డిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు, మెదక్ ఎంపీ సీట్లు గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని బిఆర్ఎస్ అధిష్టానాన్ని వారు కోరారు. 40 సంవత్సరాలుగా రాజకీయంలో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్న ప్రభు గౌడ్ ను గుర్తించి ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు. గతంలో మల్లికార్జున గౌడ్కు ఎంపీ టికెట్ ఇస్తే గెలిచారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభు గౌడ్ కు ఎంపీ టికెట్ ఇస్తే తప్పకుండా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభూ గౌడ్ మాట్లాడుతూ, మెదక్ పార్లమెంట్ సీటును రెండుసార్లు ఒకే అభ్యర్థికి కేటాయించారాని , ఈసారి సంగారెడ్డి ప్రాంతానికి ఎంపీ టికెట్ కేటాయించాలని వారు కోరారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో పనులు పేదల కోసం చేసిన , ప్రజల ప్రేమ అభిమానం ఆదరణ నాకు బలం. నా జీవితం ప్రజలకే అంకితం చేస్తూ గత 40 సంవత్సరాలు నుంచి ఇప్పటివరకు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడుతునన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మెదక్ ఎంపీ సీటు కేటాయించడంలో తనను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ , కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు జంగయ్య గౌడ్ ,మాజీ జెడ్పీటీసీ మల్లగౌడ్, నరసింహ గౌడ్ , సుధాకర్ గౌడ్ , మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..


మూరిశెట్టి గోవింద్
సుదీర్ఘ స్వప్నం
నవల
ఆవిష్కరణ సభకు
ఆహ్వానం

అధ్యక్షులు : ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి
ఆవిష్కర్త : ఆచార్య వి. శ్రీకాంత్‌రెడ్డి
వైస్-ఛాన్సలర్, ఎస్వీయూనివర్శిటీ
ముఖ్య అతిథి మరియు
సమీక్షకులు : డా॥ నాగసూరి వేణుగోపాల్
గాంధీజీ పరిశోధకులు
విశిష్ట అతిథి : డా॥ పి.సి.వెంకటేశ్వర్లు
వేదిక : ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియం
ఎస్వీ యూనివర్శిటీ, తిరుపతి
తేది : 25 ఫిబ్రవరి, 2023 ఆదివారం
సమయం : సాయంత్రం 04.00 గంటలకు

నిర్వహణ
యువశ్రీ మురళి
తిరుపతి జిల్లా అధ్యక్షుడు
గంటా మోహన్
చిత్తూరు జిల్లా అధ్యక్షుడు
అభ్యుదయ రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్



ఆహ్వానము
జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్
GVR CULTURAL FOUNDATION
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
నవరత్న మహిళా పురస్కారాల ప్రదానోత్సవం

ముఖ్య అతిథి :
శ్రీ పి. విజయబాబు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,
ఆంధ్ర ప్రదేశ్ భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ.

సభాధ్యక్షులు
లయన్ డా॥ చిల్లా రాజశేఖర్ రెడ్డి
పారిశ్రామికవేత్త

సభాప్రారంభం
శ్రీ జమలాపురం రాధాకృష్ణ
లఘుచిత్ర నిర్మాత

సంగీత కళాకారుల సత్కారం
డా॥ టి. విజయభాస్కరరెడ్డి
న్యాయవాది, ప్రొఫెషర్ (న్యాయశాస్త్రం)

పురస్కార స్వీకర్తల స్వాగత సత్కారం
శ్రీమతి రామరాజు లక్ష్మీశ్రీనివాస్
డా॥ సి. నారాయణరెడ్డి
స్వర్ణకంకణ స్వీకర్త, ప్రముఖ వీణా విద్వాంసురాలు, గుంటూరు

అతిథుల సత్కారం
డా॥ లయన్ ఎస్. రామచంద్ర రావు
ఛైర్మన్, ఎస్. ఆర్. ఆర్. చారిటబుల్ ఫౌండేషన్

గౌరవ అతిథి
డా॥ ఎల్. జయంతిరెడ్డి
ఛైర్మన్, జె.జె. హాస్పిటల్

జ్యోతి ప్రకాశనం
శ్రీమతి కె. విజయలక్ష్మి
పారిశ్రామికవేత్త

ఆత్మీయ అతిథి
డా॥ కె. వీరభోగ వసంతరాయులు
కళాపోషకులు

తేది : 11-03-2024, సోమవారం, సా॥ 5.30 గం॥లకు
శ్రీత్యాగరాయ గానసభ (ప్రధానమందిరం), చిక్కడపల్లి, హైదరాబాద్.

గుదిబండి వెంకటరెడ్డి
ఛైర్మన్ - 9849882783

లయన్ వి.వి.రాఘవ రెడ్డి
ప్రధాన కార్యదర్శి - 9866332738


Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.